


# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )




Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక :185 | మంగళవారం 08 జులై 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695



## వచ్చే ఎన్నికల్లో

# 60 సీట్లు మహిళలకే

●ఇందిరమ్మ రాజ్యంలో ఆడబిడ్డలకు గౌరవం, అవకాశాలు ●కోటి మహిళలను కోటీశ్వరులుగా చేస్తాం ● ప్రతి ఆడబిడ్డ రెండు మొక్కలు నాటాలి – పచ్చటి తెలంగాణకు సీఎం పిలుపు ●మహిళా సంఘాలకు రూ.21,000 కోట్లు బ్యాంక్ లింకేజీ ● వన మహోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా 18 కోట్ల మొక్కల లక్ష్యం ●మహిళలే రానున్న రోజుల్లో రాజ్యాన్ని నడిపే శక్తి – సీఎం రేవంత్ రెడ్డి

వివరాలు 2లో

**న్యూస్ డెస్క్, 07 జులై (కెరటం న్యూస్):** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలకు టికెట్లపై సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్ అమల్లోకి వస్తుందన్నారు. మహిళలకు 60సీట్లు ఇచ్చే బాధ్యత తీసుకుంటా అని రేవంత్ భరోసా ఇచ్చారు. ఇందిరమ్మ రాజ్యంలో ఆడ బిడ్డలు ఆత్మగౌరవంతో నిలబడేలా చర్యలు తీసుకుంటున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని రేవంత్ పునరుద్ఘాటించారు. రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో 'వన మహోత్సవం' కార్యక్రమాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. తెలంగాణకు పచ్చని చీరను కప్పేందుకు మనందరం కృషి చేయాలి" అని సీఎం పిలుపునిచ్చారు. వ్యవసాయ వర్సిటీలో ఆయన మొక్కలు నాటారు. బొటానికల్ గార్డెన్స్ లో రుద్రాక్ష మొక్క నాటారు. కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను సీఎం తిలకించారు. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 18.03 కోట్ల మొక్కలు నాటాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

## తెలంగాణ స్కీంలు దేశానికే ఆదర్శం

### : మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



**న్యూస్ డెస్క్, 07 జులై (కెరటం న్యూస్):** తెలంగాణ స్కీంలు దేశానికే ఆదర్శమన్నారు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి. నిజామాబాద్ జిల్లా కామారెడ్డి జుక్కల్ నియోజక వర్గంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన..పక్కనే కేసీఆర్ ఫార్మ్ హౌస్ ఉన్నా ఈ ప్రాంతం అభివృద్ధి జరగలేదని విమర్శించారు. డబుల్ బెడ్ రూంలు..దళితబంధు సీఎం చేస్తానని నమ్మించి కేసీఆర్ పదేళ్లు మోసం చేశారని ఫైర్ అయ్యారు.

## స్వర్ణకారులపై వేధింపులు మానుకోవాలి

### : ఎమ్మెల్సీ కవిత



**న్యూస్ డెస్క్, 07 జులై (కెరటం న్యూస్):** పోలీసులు స్వర్ణకారులను వేధించడం మానుకోవాలని ఎమ్మెల్సీ కవిత అన్నారు. కేసులకు భయపడి స్వర్ణకారులు ఆత్మహత్యలు చేసుకోవద్దని కోరారు. బంగారం వృత్తి చేసుకునే వారికి సర్కారు రుణాలు ఇవ్వాలని, కార్పొరేట్ సంస్థల తో పోటీపడేలా విశ్వకర్మల కు చేయూతనివ్వాలని డిమాండ్ చేశారు.

## అక్బరుద్దీన్ కు ఒక న్యాయం.. పేదలకు ఇంకో న్యాయమా.. ?

### : బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు



**న్యూస్ డెస్క్, 07 జులై (కెరటం న్యూస్):** ఫాతిమా ఒవైసీ కాలేజీ వ్యవహారంలో హైడ్రా వైఖరిని ఖండించారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు. అక్బరుద్దీన్ కు ఒక న్యాయం... అట్టడుగు పేదలకు ఇంకో న్యాయమా అంటూ ప్రశ్నించారు రామచందర్ రావు. అక్బరుద్దీన్ కాలేజీల్లో చదివే వాళ్ల జీవితాల మీకు ముఖ్యమా.. మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసిస్తున్న వేలాది మంది పేదల జీవితాలు మీకు పట్టవా అంటూ ప్రశ్నించారు.

## జులై 10న తెలంగాణ కేబినెట్ సమావేశం



**న్యూస్ డెస్క్, 07 జులై (కెరటం న్యూస్):** జులై 10న తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది. సీఎం రేవంత్ అధ్యక్షతన సెక్రటేరియట్ లోని ఆరో ఫ్లోర్ లో మధ్నాహ్నం 2 గంటలకు కేబినెట్ సమావేశం కానుంది. ఈ మేరకు సీఎస్ రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు.

స్థానిక సంస్థల ఎన్నికలపై హైకోర్టు ఇచ్చిన తీర్పు, రిజర్వేషన్ల ఖరారు, రాజీవ్ యువ వికాసం స్కీమ్, బనకచర్ల అడ్డుకోవడంపై స్టేట్ యాక్షన్ ప్లాన్, ప్రభుత్వ స్కూళ్ల పరిస్థితి, అడ్మిషన్లు, ఇన్ ఫ్రాస్ట్రక్చర్లు, మెడికల్ కాలేజీల స్థితిగతులు, డ్రగ్స్ నియంత్రణ, సన్నబియ్యం పంపిణీ తదితర అంశాలపై చర్చించే అవకాశం ఉన్నది.

## బీఆర్ఎస్‌లో చేరలేదనే నాపై కక్ష..

### కేసీఆర్, కేటీఆర్ పై సీతక్క సంచలన వ్యాఖ్యలు



**న్యూస్ డెస్క్, 07 జులై (కెరటం న్యూస్):** తనను బీఆర్ఎస్‌లో చేరమని అడిగితే ఒప్పుకోలేదనే కేసీఆర్ , కేటీఆర్ తనను టార్గెట్ చేస్తున్నారని మంత్రి సీతక్క సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను ఆత్మగౌరవంతో ఉన్నానని, ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకే రాజకీయ కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ములుగు జిల్లాలో సోమవారం ఓ చానల్‌తో మాట్లాడిన సీతక్క గిరిజన బిడ్డను కాబట్టే తనపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో వాళ్లు చేయని అభివృద్ధి పనులను తాము చేసి చూపిస్తున్నామని, దాంతో ప్రజలు బీఆర్ఎస్‌ను మరిచిపోతారనే భయంతోనే ఉనికి కోసమే ములుగులో కేటీఆర్ డ్రామా ఆడిస్తున్నారని ఫైర్ అయ్యారు.

## కాళేశ్వరంపై నివేదిక సిద్ధం!



**న్యూస్ డెస్క్, 07 జులై (కెరటం న్యూస్):** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవకతవకలు, నిర్మాణ లోపాలు, ఆర్థిక అక్రమాలపై జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ నేతృత్వంలోని విచారణ కమిషన్ నివేదిక సిద్ధం చేసినట్టు సమాచారం. నివేదికను ఈ నెలాఖరులోగా ప్రభుత్వానికి సమర్పించేందుకు కసరత్తులు చేస్తోంది. ఈ కమిషన్, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో లోపాలు, డిజైన్ సమస్యలు, టెండరింగ్ ప్రక్రియలో అక్రమాలు, నిధుల సమీకరణలో అవకతవకలపై దర్యాప్తు చేపట్టింది. ఈ విచారణలో ఇప్పటి వరకు 115 మందిని ప్రశ్నించి, వారి వాంగ్మూలాన్ని రికార్డ్ చేసింది.

## ప్రభుత్వమే మాది మేము భయపడే ప్రసక్తే లేదు

### : మంత్రి నారా లోకేష్



**న్యూస్ డెస్క్, 07 జులై (కెరటం న్యూస్):** మంత్రి నారా లోకేష్ నెల్లూరు పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి ఉత్తమ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. అలాగే పలువురికి ఉత్తమ కార్యకర్త అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ.. మాజీ సీఎం జగన్ వ్యక్తిని పరామర్శించడానికి వచ్చి ముగ్గురు అమాయకులను చంపాడని, కార్యకర్త కారు కింద పడితే కనీసం కారు దిగి చూసే మనసు కూడా ఆయనకు లేదని, కారు దిగి సమయానికి ఆ వ్యక్తిని ఆసుపత్రికి తరలించి ఉంటే ఆ వ్యక్తి బతికేవాడని గుర్తు చేశారు.

## 10 శాతం అదనపు సుంకం పక్కా.

### తగ్గేది లేదు.. బ్రిక్స్ మిత్రదేశాలకు ట్రంప్ వార్నింగ్..



**న్యూస్ డెస్క్, 07 జులై (కెరటం న్యూస్):** అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి పగ్గాలు చేపట్టిన ట్రంప్ వరుస షాకులు ఇస్తున్నారు. ఇప్పటికే సుంకాల పెంపుతో ప్రపంచ దేశాలకు వణుకు పుట్టిస్తున్న ట్రంప్ మరో బాంబు పేల్చారు. బ్రిక్స్ మిత్ర దేశాలపై 10 శాతం అదనపు సుంకం విధించనున్నట్లు తెలిపారు ట్రంప్.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డివి అన్నీ అబద్ధాలే: కేటీఆర్

●100 రోజుల పాలనలో 6 గ్యారంటీలూ మాయమని ఎద్దేవా చేసిన కేటీఆర్ ●రేవంత్ రెడ్డి నోరా లేకపోతే మోరీనా? ●రేవంత్ కు కర్రు కాల్చి వాత పెట్టే రోజు దగ్గర్లోనే ఉంది ●రైతు బంధు, రుణ మాఫీ లేకుండా ప్రజలను మోసం చేశారని ఆరోపణ ●తెలంగాణకు సీఎం కుర్చీ రేవంత్‌కు కేసీఆరే ఇచ్చాడు ● ఇదేనా ఇందిరమ్మ రాజ్యం? – కేటీఆర్



## రెంటు పెండింగ్..

### అద్దె కట్టడం లేదని అబ్దుల్లాపూర్‌మెట్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి తాళం..




**న్యూస్ డెస్క్, 07 జులై (కెరటం న్యూస్):** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి తాళం వేశాడు బిల్డింగ్ ఓనర్.. 2022 నుండి రెంటు కట్టకపోవడంతో సోమవారం ఆఫీస్ ఓపెన్ చేసే సమయంలో డోర్లకు తాళం వేశాడు ఓనర్. దీంతో విధులకు వచ్చిన సిబ్బంది, అధికారులు, రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన జనం ఆఫీసు బయటే పడిగాపులు కాసే పరిస్థితి ఏర్పడింది.

వివరాలు 2లో

## 10 శాతం అదనపు సుంకం పక్కా.. తగ్గేది లేదు..

### బ్రిక్స్ మిత్రదేశాలకు ట్రంప్ వార్నింగ్..



**న్యూస్ డెస్క్ 07 జులై (కెరటం న్యూస్):**అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి పగ్గాలు చేపట్టిన ట్రంప్ వరుస షాకులు ఇస్తున్నారు. ఇప్పటికే సుంకాల పెంపుతో ప్రపంచ దేశాలకు వణుకు పుట్టిస్తున్న ట్రంప్ మరో బాంబు పేల్చారు. బ్రిక్స్ మిత్ర దేశాలపై 10 శాతం అదనపు సుంకం విధించనున్నట్లు తెలిపారు ట్రంప్. ఈ మేరకు సోమవారం రాత్రికి బ్రిక్స్ దేశాలకు లేఖలు పంపుతానంటూ ట్రూత్ సోషల్ మీడియా వేదికగా ఓ పోస్ట్ షేర్ చేశారు ట్రంప్. బ్రిక్స్ అమెరికా వ్యతిరేక విధానాలకు మద్దతు తెలిపే దేశాలపై 10 శతం అదనపు సుంకం విధిస్తామని.. ఇందులో ఎలాంటి మినహాయింపు లేదని స్పష్టం చేశారు ట్రంప్.

ట్రంప్ టారిఫ్ పాలసీ ప్రపంచ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే విధంగా ఉందంటూ బ్రిక్స్ తీవ్రంగా విమర్శించిన తరువాత ట్రంప్ తన సంచలన నిర్ణయాన్ని ప్రకటించారు. అమెరికా టారిఫ్ పాలసీ ఏకపక్షంగా ఉందని.. చట్టవిరుద్ధమని.. ప్రపంచ వాణిజ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొంది బ్రిక్స్.

మొదట బ్రెజిల్, రష్యా, భారతదేశం, చైనా మరియు దక్షిణాఫ్రికాలతో కూడిన బ్రిక్స్, 2024లో ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్ మరియు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, 2025లో ఇండోనేషియాల చేరికతో విస్తరించబడింది.

10 శాతం అదనపు సుంకం

బ్రిక్స్ అమెరికా వ్యతిరేక విధానాలకు మద్దతు తెలిపే ఏ దేశానికైనా 10 శాతం అదనపు సుంకం విధిస్తామని.. ఇందులో ఎలాంటి మినహాయింపులు ఉండబోవని ట్రూత్ వేదికగా పోస్ట్ చేశారు ట్రంప్.

ట్రంప్ టారిఫ్ పాలసీపై బ్రిక్స్ రియాక్షన్

ఆదివారం నిర్వహించిన సమావేశంలో అమెరికా టారిఫ్ పాలసీని ఖండించిన బ్రిక్స్.. పరోక్షంగా విమర్శలు చేసింది. ట్రంప్ టారిఫ్ పాలసీ WTO నీదండనలకు విరుద్ధంగా ఉందని.. ప్రపంచ వాణిజ్యాన్ని దెబ్బతీసే విధంగా ఉందని పేర్కొంది బ్రిక్స్. పరస్పర సుంకాల పెంపుపై ట్రంప్ ప్రకటించిన 90 రోజుల గడువు సమీపిస్తున్న క్రమంలో బ్రిక్స్ ప్రకటన కీలకంగా మారింది.

## అక్బరుద్దీన్ కు ఒక న్యాయం.. పేదలకు ఇంకో న్యాయమా.. ?

### : బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు



**న్యూస్ డెస్క్, 07 జులై (కెరటం న్యూస్):**కష్టపడి చెమటోడ్చి ఇండ్లు కట్టుకున్న మధ్య తరగతి ప్రజలు బతుకులు మీకు లెక్కలేవా అంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన రామచందర్ రావు.. తక్షణమే అక్రమంగా నిర్మించిన అక్బరుద్దీన్ కాలేజీ భవనాన్ని కూల్చేయాలని డిమాండ్ చేశారు.


హైడ్రా కూల్చేయకుంటే.. ప్రజల పక్షాన ఆ పని మేమే చేస్తామని హెచ్చరించారు రామచందర్ రావు. మీడియా సంస్థలపై బీఆర్ఎస్ దాడులు దుర్మార్గమని.. మీడియా సంస్థలకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నానని అన్నారు. తక్షణమే బీజేవైఎం కార్యకర్తలు ఏబీఎన్, ఆంధ్రజ్యోతి సంస్థలకు రక్షణ కల్పించాలని ఆదేశించారు.మీడియా సంస్థలపై చేయి వేస్తే.. టీ న్యూస్ ఛానల్ అంతు చూస్తామన్న హెచ్చరించారు రామచందర్ రావు.

## జులై 10న తెలంగాణ కేబినెట్ సమావేశం

**న్యూస్ డెస్క్, 07 జులై (కెరటం న్యూస్):** ప్రతినెలా 2 సార్లు షెడ్యూల్ ప్రకారం కేబినెట్ భేటీ కావాలని గత కేబినెట్ లోనే నిర్ణయించిన సంగతి తెలిసిందే. తర్వాతి మంత్రివర్గ భేటీ ఎప్పుడు ఉంటుందనేది ముందే షెడ్యూల్ ఫిక్స్ అవుతుంది. ఇందుకు సంబంధించిన ఎజెండాలు ప్రిపేర్ అవుతాయి. దీంతో మంత్రులు కూడా తమ షెడ్యూల్?ను ఈజీగా ఫిక్స్ చేసుకోవచ్చు. ఇప్పటి దాకా టైమ్, సందరరే, వెసులుబాటును బట్టి కేబినెట్ సమావేశాలు నిర్వహించారు.



## రెంటు పెండింగ్.. అబ్దుల్లాపూర్ మెట్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి తాళం...



**న్యూస్ డెస్క్, 07 జులై (కెరటం న్యూస్):** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి తాళం వేశాడు బిల్డింగ్ ఓనర్.. గత 38 నెలలుగా రెంటు కట్టకపోవడంతో సోమవారం ఆఫీస్ ఓపెన్ చేసే సమయంలో డోర్లకు తాళం వేశాడు ఓనర్. దీంతో విధులకు వచ్చిన సిబ్బంది, అధికారులు, రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన జనం ఆఫీసు బయటే పడిగాపులు కాసే పరిస్థితి ఏర్పడింది. గత 15 ఏళ్ళ క్రితం తన బిల్డింగ్ ను అబ్దుల్లాపూర్ మెట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి అద్దెకు ఇచ్చానని.. గత 38 నెలలుగా అద్దె చెల్లించట్లేదని చెప్పుకొచ్చాడు బిల్డింగ్ ఓనర్.

అద్దె చెల్లించట్లేదని పలుమార్లు జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లానని.. వారు కూడా స్పందించకపోవడంతో తాళంవేయాల్సి వచ్చిందని చెప్పుకొచ్చాడు బిల్డింగ్ యజమాని. తాను వృత్తి రీత్యా మేస్త్రి పని చూస్తుంటానని.. బిల్డింగ్ పై లోన్ ఉందని.. ప్రతి నెల ఈఎంఐ కట్టడానికి చాలా ఇబ్బంది అవుతుందని పేర్కొన్నాడు బిల్డింగ్ యజమాని.

38 నెలలుగా అద్దె చెల్లించట్లేదని.. 15 రోజుల్లోగా అద్దె మొత్తం చెల్లించాలని, 4 నెలల్లో బిల్డింగ్ ఖాళీ చేయాలని సబ్ రిజిస్ట్రార్ కి రాసిన లేఖలో కోరాడు యజమాని. తనకు అద్దె మొత్తం చెల్లించకపోతే లీగల్ గా ప్రొసీడ్ అవుతానని తెలిపారు యజమాని.

## స్వర్ణకారులపై వేధింపులు మానుకోవాలి

### : ఎమ్మెల్సీ కవిత

మొదటి పేజీ తరువాయి

ఇటీవల కాలంలో వరుసగా జరుగుతున్న స్వర్ణకారుల ఆత్మహత్యలు కలిచి వేస్తున్నాయని కవిత ఆవేదన వ్యక్తంచేశారు. విశ్వకర్మ వృత్తుల వారు యావత్ దేశానికే ఊపిరి పోస్తున్నారని, కార్పొరేట్ సంస్థల ప్రవేశంతో ఆయా వృత్తులకు ఆదరణ తగ్గిపోయిందని అన్నారు. క్రమేణ వృత్తిపని చేస్తున్న వారికి ఉపాధి లేకుండా పోతోందని, వారి జీవనం నడవడమే ఇబ్బందికరంగా మారిందని ఆవేదన వెలిబుచ్చారు.

మన దేశంలో బంగారానికి ఎంతో ప్రాధాన్యత ఉందని, నగలను ఎంతో పవిత్రంగా చూస్తారని, కేవలం స్వర్ణకారులే కాకుండా ఇతర కులాల వారు కూడా ఈ వృత్తిని ఉపాధిగా మార్చుకున్నారని, మహిళగా మెట్టెలు, మంగళసూత్రాలు చేయించాలంటే స్వర్ణకారుడి దగ్గరికి వెళ్తామే తప్ప పెద్దపెద్ద షాపులకు వెళ్లమని ఎమ్మెల్సీ కవిత అన్నారు. భారతీయులు పవిత్రంగా భావించే బంగారు, వెండి ఆభరణాలు తయారు చేసే స్వర్ణకారులను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చెప్పారు.

దొంగ బంగారం కొన్నారని పోలీసులు స్వర్ణకారులపై కేసులు పెట్టి వేధిస్తున్నారని, ఆ బంగారం అమ్మిన దొంగలను మాత్రం పట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. పోలీసుల వేధింపులు తట్టుకోలేక కొందరు స్వర్ణకారులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఎదుర్కోవాలే తప్ప ఆత్మహత్యలు పరిష్కారం కాదని అన్నారు. తాను నిజామాబాద్ ఎంపీగా ఉన్న సమయంలో స్వర్ణకారులను పోలీసులు ఇబ్బంది పెట్టకుండా చర్యలు తీసుకున్నానని గుర్తుచేశారు.

స్వర్ణకారులను వేధింపులకు గురిచేస్తున్న 411 చట్టానికి సవరణలు చేయాలని డిమాండ్ చేస్తున్నానని, ఏపీలోనూ 411 చట్టం కింద కేసులు పెట్టి స్వర్ణకారులను వేధిస్తున్నారని కవిత తెలిపారు. ఎమ్మెల్సీగా, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలిగా, బీసీల కోసం ఉద్యమిస్తున్న నాయకురాలిగా ఈ చట్టం సవరణ కోసం పోరాడుతానని ఆమె హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ హామీ ఇచ్చినట్టుగానే స్వర్ణకారులతోపాటు అన్ని చేతివృత్తిదారులను ఆదుకునే చర్యలు చేపట్టాలని సూచించారు.

అప్పుడే చేతివృత్తులవారు కార్పొరేట్ సంస్థలతో ధీటుగా నిలబడగలుగుతారని కవిత అన్నారు. కొందరు పోలీసుల పేరు చెప్పి స్వర్ణకారులను వేధింపులకు గురిచేస్తున్నారని చెప్పారు. అలాంటి నకిలీ పోలీసులు ఇబ్బందులకు గురిచేస్తే పోలీసులకు ఫిర్యాదు చేయాలని, లేదా సమీపంలోని నాయకులను ఆశ్రయించాలని సూచించారు. అంతే తప్ప ఆత్మహత్యలు పరిష్కారం కాదని చెప్పారు. ఒక సోదరిగా మిమ్మల్ని కోరుతున్నానని, ఆత్మహత్యలు చేసుకోవద్దని అన్నారు.

## బీఆర్ఎస్‌లో చేరలేదనే నాపై కక్ష..

### కేసీఆర్, కేటీఆర్ పై సీతక్క సంచలన వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

కేటీఆర్ మొదటి నుంచి తనపై కక్ష కట్టారని, ఓడిస్తామని చాలెంజ్ చేసి చివరకు వాళ్లే ఓడిపోయారని పేర్కొన్నారు. కానీ తాను ఎవరి జోలికి పోనని, తన జోలికి వచ్చినోడెవడూ బాగుపడలేదని హెచ్చరించారు.

దమ్ముంటే నిరూపించాలి..

ఎన్నికలకు ముందు ప్రజలతోనే ఉన్నానని, ఇప్పుడు కూడా వారంలో మూడు రోజులు ములుగు ప్రజలకు అందుబాటులో ఉంటున్నానని సీతక్క చెప్పారు. కావాలనే బీఆర్ఎస్ కార్యకర్తలను ఆత్మహత్య చేసుకునేలా ఆ పార్టీ నేతలు ప్రేరేపిస్తున్నారని ఆరోపించారు. తన నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు సబ్జెక్టు లేక సిగ్గులేకుండా చిన్నస్థాయి కార్యకర్తలు ఆత్మహత్య చేసుకునేలా ప్రోత్సహిస్తూ కుట్ర రాజకీయాలకు తెర లేపిందన్నారు. ఇందిరమ్మ ఇళ్లలో విషయంలో ఎవరికైనా అనర్హులకు వస్తే కలెక్టర్లకు ఫిర్యాదు చేసే విచారణ జరుపుతారన్నారు. అలా కాకుండా మొత్తాం లబ్ధిదారులపైనే ఆరోపణలు చేస్తే భవిష్యత్తులో బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ఇందిరమ్మ లబ్ధిదారులు ధర్నాలు చేయాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. పేదలకు మీరు ఇండ్లు ఇవ్వరు మమ్మల్ని ఇవ్వనివ్వరా అని ప్రశ్నించారు. సోషల్ మీడియాలో ఫేక్ వార్తలు సృష్టించడం కాదని, దమ్ముంటే నిరూపించాలని సవాల్ చేశారు. ములుగు జిల్లాలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అక్రమ అరెస్టులు, తమ ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమ అరెస్టులపై చర్చకు సిద్ధమా? అని అన్నారు. ఇవాళ ధర్నాలు చేస్తున్న వారు లెక్కలతో సహా రావాలని, ఊరికే డ్రామాలు చేస్తే ఊరుకునేది లేదని వార్నింగ్ ఇచ్చారు. అవసరం అయితే పరువు నష్టం దావా కూడా వేస్తానన్నారు.

## ప్రభుత్వమే మాది, మేము భయపడే ప్రసక్తే లేదు

### : మంత్రి నారా లోకేష్

**న్యూస్ డెస్క్, 07 జులై (కెరటం న్యూస్):**మంత్రి నారా లోకేష్ నెల్లూరు పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి ఉత్తమ కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు. అలాగే పలువురికి ఉత్తమ కార్యకర్త అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ.. మాజీ సీఎం జగన్ వ్యక్తిని పరామర్శించడానికి వచ్చి ముగ్గురు అమాయకులను చంపాడని, కార్యకర్త కారు కింద పడితే కనీసం కారు దిగి చూసే మనసు కూడా ఆయనకు లేదని, కారు దిగి సమయానికి ఆ వ్యక్తిని ఆసుపత్రికి తరలించి ఉంటే ఆ వ్యక్తి బతికేవాడని గుర్తు చేశారు. జగన్ లా పరామర్శల పేరుతో తాము జనసమీకరణ చేయలేక కాదని.. ప్రజలు ఇబ్బంది పడొద్దు అనేది కూటమి నేతల ఆలోచన అని చెప్పుకొచ్చారు. అలాగే వైఎస్ఆర్ సీఎంగా ఉన్నప్పుడు 164 మంది టీడీపీ కార్యకర్తలను చంపేశారని.. అప్పుడే టీడీపీ నేతలు ఎక్కడ భయపడలేదని.. ఇప్పుడు ప్రభుత్వమే మాది, మేము భయపడతామా అంటూ.. మంత్రి నారా లోకేష్ ప్రశ్నించారు.

## కాళేశ్వరంపై నివేదిక సిద్ధం!



**న్యూస్ డెస్క్, 07 జులై (కెరటం న్యూస్):** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అవకతవకలు, నిర్మాణ లోపాలు, ఆర్థిక అక్రమాలపై జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ నేతృత్వంలోని విచారణ కమిషన్ నివేదిక సిద్ధం చేసినట్టు సమాచారం. నివేదికను ఈ నెలాఖరులోగా ప్రభుత్వానికి సమర్పించేందుకు కసరత్తులు చేస్తోంది. ఈ కమిషన్, మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో లోపాలు, డిజైన్ సమస్యలు, టెండరింగ్ ప్రక్రియలో అక్రమాలు, నిధుల సమీకరణలో అవకతవకలపై దర్యాప్తు చేపట్టింది. ఈ విచారణలో ఇప్పటి వరకు 115 మందిని ప్రశ్నించి, వారి వాంగ్మూలాన్ని రికార్డ్ చేసింది.

వీరిలో ఇరిగేషన్ అధికారులతోపాటు, కేసీఆర్, హరీష్ రావు, ఈటల రాజేందర్ వంటి బడా నేతలు కూడా ఉన్నారు. అలాగే ఇటీవల ప్రభుత్వం అందించిన కేబినెట్ మినిట్స్ ను కూడా నివేదికలో కలపి జులై ఆఖరికి నివేదికను ప్రభుత్వానికి అందజేయనుంది. ఈ నివేదిక అందిన అనంతరం కాళేశ్వరం ప్రాజెక్టు భవిష్యత్తు, బ్యారేజీల మరమ్మతులు, బాధ్యులపై చర్యలు తీసుకోవడంపై ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.

## వచ్చే ఎన్నికల్లో 60సీట్లు మహిళలకే : సీఎం రేవంత్

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలకు టికెట్లపై సీఎం రేవంత్ కీలకవ్యాఖ్యలు చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో ఆడ బిడ్డలు ఆత్మగౌరవంతో నిలబడేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రతి ఆడబిడ్డ ఇంట్లో కనీసం రెండు మొక్కలైనా నాటాలని పిలుపునిచ్చారు. ప్రతి ఆడబిడ్డ రెండు మొక్కలు నాటితే రాష్ట్రం ఆకుపచ్చ తెలంగాణగా మారుతుందని అన్నారు. .

“ఈ ఏడాది ఆటవీ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 18 కోట్ల మొక్కలను నాటాలన్న బృహత్తర కార్యక్రమాన్ని తీసుకుని ముందుకు వెళుతున్నాం. మనం చెట్టును కాపాడితే, చెట్టు మనల్ని కాపాడుతుంది. ఆడబిడ్డలు ఇంట్లో పిల్లలను పెంచుతున్నట్టుగానే ఇంటి ఆవరణలో కనీసం రెండు మొక్కలను నాటాలి. ప్రకృతిని కాపాడుకుంటే ప్రకృతి మనల్ని కాపాడుతుందని అనుభవంతో నేర్చుకున్న పాఠాలు. అమ్మ పేరు మీద పిల్లలు మొక్కలు నాటాలన్న తరహాలోనే పిల్లల కోసం అమ్మ కూడా రెండు మొక్కలు నాటాలి. అలా చేస్తే తెలంగాణ మొత్తం హరితవనంగా మారుతుంది. అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నందునే ప్రభుత్వం అన్నింటిలోనూ వారికి ప్రాధాన్యతనిస్తున్నాం. అమ్మ ఆదర్శ పాఠశాలలు, సోలార్ విద్యుత్ రంగంలో ప్రోత్సాహం, ఉచిత బస్సు సౌకర్యం కల్పించడమే కాకుండా, రాష్ట్రంలో వెయ్యి బస్సులను కొని స్వయం సంఘాల ద్వారా ఆర్టీసీకి అద్దెకు ఇచ్చారు. మహిళలు వ్యాపారాలు నిర్వహించడం ద్వారా బాగుంటుందని వారి చేతుల్లో పెట్టాం. హైటెక్ సిటీ వద్ద 3.5 ఎకరాల విలువైన స్థలంలో మహిళా సంఘాల కు కేటాయించి తద్వారా వారి ఉత్పత్తులను విక్రయించడానికి వీలు కల్పించాం. భారత్ సమ్మిట్, మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు అందరూ అక్కడికి వెళ్లి పరిశీలించారు. తెలంగాణ మహిళలు ప్రపంచంతో పోటీ పడుతున్నారనడానికి ఇదే ఉదాహరణ. మహిళా సంఘాల్లో చేరడానికి కనిష్ట వయసును 15 సంవత్సరాలకు తగ్గించాం. రాష్ట్రంలోని మహిళా సంఘాల్లో సభ్యులను 67 లక్షల నుంచి కోటి మందికి పెంచి వారిని కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం.

మహిళా సంఘాలకు ఈ ఏడాది 21 వేల కోట్ల రూపాయల మేరకు బ్యాంక్ లింకేజీ ఇవ్వడం జరిగింది. నాతో పాటు వేదికపైన ఉన్న వారంతా ఇంట్లో ఏ బియ్యం తింటున్నామో ఆడబిడ్డలు కూడా ఆత్మగౌరవంతో ఉండే విధంగా సన్నబియ్యం అందిస్తున్నాం. అన్ని రంగాల్లో అక్కలు, ఆడబిడ్డలు ముందుండాలి. ఆడబిడ్డలను కాపాడుకోవడమే ఇందిరమ్మ రాజ్యం ఉద్దేశం. స్థానిక సంస్థల్లో స్వర్గీయ రాజీవ్ గాంధీ రిజర్వేషన్లు కల్పించినట్టుగానే భవిష్యత్తులో నియోజకవర్గాల పునర్విభజనలో మహిళలకు అసెంబ్లీ స్థానాల్లోనూ రిజర్వేషన్లు పెరుగుతున్నాయి. ఆడబిడ్డలను గెలిపించుకునే పూచీ నాది. రానున్న రోజుల్లో ఆడబిడ్డలు రాజ్యాన్ని నడపాలి..” అని అన్నారు. ఈ కార్యక్రమంలో అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ , ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి , ఎంపీ డాక్టర్ మల్లు రవి , శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి , ఎమ్మెల్యేలు ప్రకాశ్ గౌడ్ , కాలె యాదయ్య , PJTSAU వైస్ చాన్సెలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య , GHMC డిప్యూటీ మేయర్ శ్రీలతా శోభన్ రెడ్డి , పీసీసీఎఫ్ సువర్ణ తో పాటు అటవీ శాఖ, హెచ్ఎండీఏ అధికారులు, వర్సిటీ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ స్కీంలు దేశానికే ఆదర్శం

### : మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి



**న్యూస్ డెస్క్ 07 జులై (కెరటం న్యూస్):**తెలంగాణ స్కీంలు దేశానికే ఆదర్శమన్నారు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి. నిజామాబాద్ జిల్లా కామారెడ్డి జుక్కల్ నియోజక వర్గంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన..పక్కనే కేసీఆర్ ఫార్మ్ హౌస్ ఉన్నా ఈ ప్రాంతం అభివృద్ధి జరగలేదని విమర్శించారు. డబుల్ బెడ్ రూంలు..దళితుణ్ణి సీఎం చేస్తానని నమ్మించి కేసీఆర్ పదేళ్లు మోసం చేశారని ఫైర్ అయ్యారు.

ఉద్యోగాలు ఇస్తానన్న కేసీఆర్ గత పదేళ్లు.. తన కుటుంబ సభ్యులకు ఇచ్చారు. రేవంత్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ సంవత్సరంలోపే 60 వేల ఉద్యోగాలు ఇచ్చింది. రానున్న రెండేళ్లలో 2 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మిస్తాం. తెలంగాణ స్కింలు దేశానికి ఆదర్శం. హరీష్ రావువి తప్పుడు ప్రచారాలు. ఇది పేదల ప్రభుత్వం. వెనుకబడ్డ జుక్కల్ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తాం. జుక్కల్ నియోజక వర్గంలో రూ.165 కోట్లతో పూర్తి స్థాయి రోడ్లు నిర్మిస్తాం. వెనుకబడ్డ జుక్కల్ నియోజక వర్గం అభివృద్ధి అయితేనే నిజమైన అభివృద్ధి జరిగినట్లు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి భాగోలేకపోయినా అభివృద్ధి పనులు చేస్తున్నాం. విద్యా, వైద్యంపై దృష్టిపెట్టాం. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పని చేస్తుంది. సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ సహకారంతో లెండి, నాగమడుగు ప్రాజెక్టుల పనులు పూర్తి చేస్తాం. 9 రోజుల్లో 9 వేల కోట్ల రైతు భరోసా ఇచ్చాం. నియోజక వర్గంలో వారం రోజుల్లో రూ. 20 కోట్ల వ్యయంతో 6 సబ్ స్టేషన్లు మంజూరు చేస్తామని చెప్పారు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డివి అన్నీ అబద్ధాలే

### : కేటీఆర్

**న్యూస్ డెస్క్, 07 జులై (కెరటం న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి అన్నీ అబద్ధాలే మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పారని.. అవి చేయ లేదని చెప్పారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఉమ్మడి మెదక్ జిల్లాలకు చెందిన పలు పార్టీల నేతలు.. బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి కోతలు సరిపోవని.. కర్రు కాల్చి వాతలు పెట్టాలన్నారు. ఆ విధంగా మీరందరూ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.



గతంలో చాలా మంది ముఖ్యమంత్రులను చూశామని.. కానీ ఇలాంటి ముఖ్యమంత్రిని తాను చూడలేదంటూ రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డిది నోరా లేకుంటే మోరీనా అంటూ సందేహం వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. రుణ మాఫీ లేదు.. రైతు బంధు లేదంటూ రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదని ఎద్దేవా చేశారు.

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లు గెలుస్తామని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారని.. అందుకే వందనా నీ బొందనా అని తాను స్పందించానని కేటీఆర్ చెప్పారు. ఇది కోతల ప్రభుత్వమంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అభివర్ణించారు. తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి ఆ కుర్చీలో కూర్చున్నారంటేనే.. అందుకు కేసీఆరే కారణమన్నారు. కేసీఆర్, టీఆర్ఎస్ లేకపోతే.. గులాబీ జెండా ఎగరకుంటే.. తెలంగాణ వస్తుండేనా అని కేటీఆర్ ప్రశ్నించారు. ఆ విషయం రేవంత్ రెడ్డికి తెలియదా? అంటూ సందేహం వ్యక్తం చేశారు.

పదేళ్ల పాటు తాము సైతం అధికారంలో ఉన్నామన్నారు. కానీ తాము ఈ విధంగా ఎగిరెగిరి పడలేదన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో అరాచకాలను ఈ సందర్భంగా కేటీఆర్ వివరించారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అంటూ సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు.

# భూ కబ్జాలు కరెంట్ మీటర్ల సమస్యలపై ధర్నా

## జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పణ



**ఖమ్మం టౌన్, 07 జులై (కెరటం న్యూస్):** జిల్లా కేంద్రమైన ఖమ్మం నగరంలో గల రమణ గుట్టలో భూ కబ్జాలు, రామచంద్రయ్య నగర్ ప్రాంతంలో కరెంట్ మీటర్ల సమస్యలపై సోమవారం ధర్నా చౌక్ లో బహుజన జేఏసీ, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బాధితులు ధర్నా నిర్వహించి, జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. అంతకుముందు ధర్నా చౌక్ లో రజబలి నగర్ బి రమణ గుట్ట బాధితులు ఆడేపు తిరుపమ్మ , పల్లెబోయిన లక్ష్మీకాంత, కొండపల్లి సర్వయ్య లు మాట్లాడుతూ 2004లో సర్వే నసర్వే నెంబర్ 64 లో ప్రభుత్వ భూమిని గుర్తించిన రెవెన్యూ అధికారులు ఆనాటి ఖమ్మం ఎంపీ రేణుక చౌదరి చేతుల మీదుగా తమకు పట్టాలు జారీ చేశారని తెలిపారు. పట్టాలు జారీ చేయక ముందు నుండి అక్కడ గుడిసెలు వేసుకొని జీవించే వారమని పేర్కొన్నారు. నేడు ఇది ప్రభుత్వ భూమి కాదని ప్రవేటు భూమి అని కొంత మంది దౌర్జన్యం చేస్తున్నారని తెలిపారు. ఇంటి నిర్మాణాలకు గాను తాము పిల్లర్లు వేసుకుని, రేకుల షెడ్డులను ఏర్పాటు చేసుకొని బ్రతుకుతుండగా ప్రైవేట్ పెక్తులు ఇ ది తమ భూమి అని మా రేకుల షెడ్లు, ఫిల్లర్లను కూల్చివేసి తమ ప్లాట్లను ఆక్రమించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీటికి నష్టపరిహారం చెల్లించటంతో పాటు రీస్ సర్వే నిర్వహించి, తమ ప్లాట్లను తమకు అప్పగించాలని, ఈ విషయంలో మాపై నమోదు చేసిన కేసులను కొట్టివేయాలని డిమాండ్ చేశారు. గత 25 సంవత్సరాల కాలం నుండి రామచంద్రయ్య నగర్, హనుమాన్ నగర్ ప్రాంతాలలో పక్కా ఇళ్లను నిర్మించుకున నివసిస్తున తమకు ప్రభుత్వం కరెంటు సౌకర్యాన్ని కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మొత్తం ఇక్కడ 400 మంది పేదలు నివసిస్తుంటే కేవలం 60 మందికి మాత్రమే పట్టాలు జారీ చేసి మిగతా వాళ్ళకి ఇవ్వలేదని పేర్కొన్నారు. నివాసముంటున్న అందరికీ పట్టాలు జారీ చేయాలని, కరెంట్ మీటర్లు , ఇంటి నెంబర్లు , తాగునీటి సౌకర్యం తో పాటు మౌలిక సదుపాయాలు కల్పించాలని బాధితులు రామచంద్రయ్య నగర్ , హనుమాన్ నగర్ బాధితులు జ్యోతి, శైలజ, గోవిందమ్మ , లక్ష్మి , సుజాత, నాగేంద్రమ్మ లు డిమాండ్ చేశారు. బహుజన జేఏసీ , ఎస్సీ ,ఎస్ టీ, బీ సీ ,మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు పగిడిపల్లి నాగేశ్వరరావు , దారా సంజీవరావు , జి. అఖిల్ , బానోతు బద్రు నాయక్, భూక్య ఉపేంద్ర బాయి లు మాట్లాడుతూ పేదల సమస్యలను జిల్లా అధికారులు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కోర్టులో , కమిషన్లలో ఈ కేసులు పెండింగ్లో ఉండగా అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అంశాలపై సమగ్ర విచారణ జరిపి , నివేదికను రూపొందించాలని సూచించారు. జిల్లాలోని ముగ్గురు మంత్రులకు , రాష్ట్ర స్తాయి ఉన్నతాధికారులకు ఈ భూకబ్జాలు , ప్లాట్ల ఆక్రమణ , కరెంట్ మీటర్లు , అర్హులందరికీ పట్టాల విషయం గురించి నివేదించడం జరిగిందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర నాయక్, త్రివేణి, వీరన్న నాయక్, హనుమంతు, బత్తుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కెయు 23వ స్నాతకోత్సవంలో ఆర్జేసి కి రెండు గోల్డ్ మెడల్స్



**ఖమ్మం టౌన్, 07 జులై (కెరటం న్యూస్):** కాకతీయ యూనివర్సిటీ 23వ స్నాతకోత్సవం లో ఆర్జేసి విద్యార్థి నీ సాయి వీర సుప్రియ బీఎస్సీ మ్యాదమెటిక్స్ , కంప్యూటర్ సైన్స్ సబ్జెక్ట్ లలో రెండు గోల్డ్ మెడల్స్ సాధించినట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈ మేరకు సదరు విద్యార్థి ని ఆయన అభినందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు గతంలో కూడా 20 గోల్డ్ మెడల్స్ సాధించినట్లు ఆయన తెలిపారు. కళాశాల స్థాపించిన 26 సంవత్సరాల్లో 20 గోల్డ్ మెడల్స్ సాధించడం గర్వకారణమన్నారు. దీనితో పాటు తమ కళాశాల మిగతా కళాశాలలు సాధించలేని బహుళజాతి కంపెనీల లో క్యాంపస్ ప్లేస్ మెంట్ లు సాధించినట్లు తెలిపారు.తమ కళాశాల లో విద్య తోపాటు విద్యార్థి ఎంచుకున్న రంగంలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు.తమ విద్యార్థులు బీకాం తో పాటు బీఎస్సీ నుండి కూడా యూనివర్సిటీ ఫస్ట్ ర్యాంక్ సాధించినట్లు తెలిపారు.

# సాగు నీటి కాలువలు పునరుద్ధరణ చేయాలి

## జిల్లా కలెక్టర్ కి రైతు సంఘం ఆధ్వర్యంలో వినతి



**వైరా, 07 జులై (కెరటం న్యూస్):** గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం లో దెబ్బ తిన్న సాగు నీటి కాలువలు పునరుద్ధరణ, పంట పొలాలకు రైతుల ట్రాక్టర్లు వెళ్ళుటకు సౌకర్యం కల్పించాలి అని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు సోమవారం ఖమ్మం జిల్లా కలెక్టర్ దురుశెట్టి అను దీప్ కి వినతి పత్రం సమర్పించారు . ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు వైరా మున్సిపాలిటీ పరిధిలో గండగలపాడు రైతులు కోటి రూపాయలు విలువైన సాగు భూములు ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం కోసం సాగు భూములు నేషనల్ హైవే అథారిటీ కి ఇచ్చారు అని హైవే నిర్మాణం చేసి రైతుల పొలాల్లో కి వంద సంవత్సరాల క్రితం నైజాం పరిపాలన కాలంలో ఏర్పాటు చేసిన పంట కాలువలు ధ్వంసం చేశారు అని తిరిగి పంట కాలువలు పునరుద్ధరణ చేయాలని అలాగే రైతులు పంట పొలాలకు కు దారులు లేకుండా మూసుకొని పోయి రైతులు ఇబ్బందులు పడుతున్నారు అని సర్వీస్ రోడ్డులు నిర్మాణం చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ దురుశెట్టి అను దీప్ మాట్లాడుతూ రెవెన్యూ డివిజన్ అధికారి తో గండగలపాడు వద్ద గ్రీన్ ఫీల్డ్ పరిశీలన చేయించి రైతుల ఇబ్బందులు పరిష్కారం చేస్తామని సర్వీస్ రోడ్డు ప్రతిపాదన తయారు చేస్తామని హామీ ఇచ్చారు పంట కాలువలు వెంటనే పునరుద్ధరణ చేస్తామని ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే అథారిటీ పిడి దివ్య రైతులకు హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, మచ్చా సత్యం మచ్చా మణి, బోడు బాబు, బోల్లెపోగు శ్రీను, కామినేని రవి, గుమ్మా నరిసింహరావు , చిత్తారు మురళి, గోరింట్ల వెంకటేశ్వరరావు, గుంటుపల్లి మాధవరావు, గోల్లమూడి బుజ్జి,పొన్నెకంటి కొండలరావు, పొన్నెకంటి వెంకటేశ్వరరావు, సునీల్, ఇమ్మడి రామారావు, సత్యం, చిత్తారు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ బకాయిలు చెల్లించండి

## కలెక్టర్ కు పెన్షనర్ల వినతి



**ఖమ్మం కలెక్టరేట్, 07 జులై (కెరటం న్యూస్):** ఉద్యోగ బాధ్యతల నుంచి విరమణ పొంది నెలలు గడిచినా బకాయిల చెల్లింపులు జరగలేదని తక్షణం బకాయిలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో పెన్షనర్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి సామూహిక వినతి పత్రం అందజేశారు. సోమవారం గ్రీవెన్స్ సందర్భంగా పెద్ద సంఖ్యలో కలెక్టరేట్ కు చేరుకున్న పెన్షనర్లు ఉద్యోగ విరమణ అనంతరం తమకు రావాల్సిన గ్రాట్యూటీ, జిపిఎఫ్, లీవ్ ఎన్ క్యాష్మెంట్, కమ్యూటేషన్, టిఎస్జిఎల్ఐ తదతర మొత్తాలను చెల్లించడం లేదని వారు వినతి పత్రంలో తెలిపారు. అవి రాక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని ఇదే వేదనతో ఉద్యోగ విరమణ చేసిన కొందరు తనువు చాలించారని వినతి పత్రంలో పేర్కొన్నారు. గతంలో ఉద్యోగ విరమణ పొందిన వెంటనే పైన పేర్కొన్న మొత్తాన్ని అందజేసేవారని కానీ ఇప్పుడు ఏడాది గడిచినా అందించడం లేదని దీని వల్ల పిల్లల వివాహాలు, స్థిర నివాసం ఇతర ఆర్థిక అవసరాలు నెరవేర్చుకోలేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. వెంటనే ఉద్యోగ విరమణ పొందిన వారి బకాయిలను చెల్లించేవిధంగా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పరిశ పుల్లయ్య, రాయలరవికుమార్, సంఘ బాధ్యులు ఐవి భాస్కరాచారి, పి. వీరభద్రరావు, వి. మేరీ ఏసుపాదం, జి. లక్ష్మి సుజాత, ఎండి మహబూబ్ –అలీఖాన్, ఎస్ కె మహ్మద్ హుస్సేన్, కె. నాగప్రసాద్, జి. కృష్ణారావు, తాడి అంజలి, కె. అన్నమ్మ, ఎం. నారాయణ, పీవీఆర్కే ప్రసాదరావు, మధుకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ వీఆర్వో, వీఆర్ఏలకు మరొక అవకాశం ఇవ్వండి



**నల్గొండ టౌన్, 07 జులై (కెరటం న్యూస్):** పూర్వ వీఆర్వోలు మరియు పూర్వ వీఆర్ఏలకు ఎలాంటి షరతులు లేకుండా గ్రామ పరిపాలన అధికారులుగా మరొక అవకాశం ఇవ్వండి అని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని పూర్వ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రాల బాలకృష్ణ నల్లగొండ జిల్లా నాయకులు మహమ్మద్ నజీర్ కలిసి విన్నవించడం జరిగింది. దానికి గాను మంత్రివర్యులు సానుకూలంగా స్పందించి, ఇప్పటికే క్వాలిఫై అయిన 3500 మందికి గ్రామ పరిపాలన అధికారులుగా అవకాశం కల్పిస్తూ మరియు పూర్వ గ్రామం రెవెన్యూ అధికారులు, పూర్వ గ్రామ రెవెన్యూ సహాయకులకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. ఇందుకు గాను రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మరియు జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు కార్పొరేషన్ ను వెంటనే ప్రకటించాలి - ఆర్జేసి కృష్ణ



**ఖమ్మం టౌన్, 07 జులై (కెరటం న్యూస్):** మున్నూరు కాపు కార్పొరేషన్ ను వెంటనే ప్రకటించాలి అని మున్నూరు కాపు సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ కోరారు. ఖమ్మం నగర పరిధి లోని 32వ డివిజన్ నూతన కమిటీ నీ సోమవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపు లు వ్యవసాయమే ప్రధాన వృత్తి గా జీవనం సాగిస్తున్నారని తెలిపారు. కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి బడ్జెట్ ను కేటాయించడం వల్ల వారికి మేలు జరుగుతుందన్నారు. ఇప్పటి కే పాలకులు మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని, దీనిని వెంటనే నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సంఘం నూతన కమిటీ నీ ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. నూతన గౌరవ అధ్యక్షులుగా మూలగుండ్ల శ్రీహరి, అధ్యక్షులుగా కుమ్మరికుంట్ల సత్యనారాయణ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమం లో సంఘం నాయకులు కొత్తా సీతారాములు, మాటేటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# దశదిన కార్యక్రమానికి హాజరైన తాతా మధు, సండ్ర

**ఖమ్మం బ్యూరో, 07 జులై (కెరటం న్యూస్):** ఖమ్మం మంచికంటి భవనం నందు ఏర్పాటు చేసిన నమస్తే తెలంగాణ ఫోటోగ్రాఫర్ మహేష్ తల్లి బండారు రమణ దశదిన కార్యక్రమానికి హాజరై, చిత్రపటానికి నివాళులర్పించి, వారి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మరియు మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య. ఈ కార్యక్రమంలో పగడాల నరేందర్, మహమ్మద్ రఫీ, లింగనబోయిన సతీష్ మరియు తదితర నాయకులు, పాత్రికేయులు పాల్గొన్నారు.



# ప్రేమజంటకు కత్తిపోట్లు.. స్పాట్ లో ప్రియురాలు మృతి



**పఠాన్ చెరు, 07 జులై (కెరటం న్యూస్):** ప్రేమకోసం ప్రాణాలు తీయడం లేదా ఆత్మహత్యలు చేసుకోవడం వంటి ఘటనలు ఇటీవల ఎక్కువగా చోటుచేసుకుంటున్నాయి. తాజాగా సంగారెడ్డి జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. ఓ ప్రేమ జంట అనుమానాస్పద స్థితిలో ఆత్మహత్యాయత్నం చేసింది. ఈ ఘటనలో ప్రియురాలు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటన రామచంద్రపురం పి యస్ పరిధిలోని బండ్లగూడ బాలాజీనగర్ లో చోటుచేసుకుంది. చనిపోయిన యువతిని రమ్యగా గుర్తించారు. అపస్మారక స్థితిలో ఉన్న ప్రియుడు ప్రవీణ్ ను ఆస్పత్రికి తరలించారు.

మ ృతురాలు రమ్య డిగ్రీ చదువుతోంది. కొంతకాలంగా ఆకుల ప్రవీణ్ తో ప్రేమలో ఉన్నట్లు సమాచారం. అయితే కొన్ని రోజులుగా ఏవో కారణాలతో ఇద్దరిమధ్య గ్యాప్ ఏర్పడ్డట్టు సమాచారం. ఈ నేపథ్యంలో యువతి ఇంట్లో గొంతుపై కత్తి గాట్లతో రక్తపు మడుగులో పడి ఉన్నారు యువతి, యువకుడు. స్పాట్ లోనే రమ్య మ ృతిచెందగా, అపస్మారక స్థితిలో ప్రవీణ్ ఉండటంతో ఆస్పత్రికి తరలించారు. రమ్య మెడపై కత్తితో దాడి చేసి అనంతరం ప్రవీణ్ ఆత్మహత్య చేసుకున్నాడా? లేదా ఇద్దరు ఆత్మహత్యకు పాల్పడ్డారా అని తెలియాల్సి ఉంది. కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించడంతో ఆర్సీపురం పోలీసులు అక్కడికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. కూతురు మ ృతితో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# క్యాన్సర్ విషయం బయటపెడతాడని అనుకోలేదు : ఆకాశ్‌దీప్ సోదరి జ్యోతిసింగ్



స్పోర్ట్స్ న్యూస్,07 జూలై (కెరటం న్యూస్):ఎడ్జ్‌బాస్టన్ టెస్టులో ఇంగ్లాండ్‌పై భారత పేసర్ ఆకాశ్ దీప్ పది వికెట్లు తీశాడు. ఈ ప్రదర్శన తన సోదరి జ్యోతి సింగ్‌కు అంకితం చేస్తున్నట్లు మ్యాచ్ అనంతరం ఆకాశ్ వెల్లడించాడు. తన సోదరి క్యాన్సర్‌తో బాధపడుతోందని.. ఆమెకే డెడికేట్ చేస్తున్నట్లు తెలిపాడు. ఈక్రమంలో ఆంగ్ల ఛానల్‌లో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో జ్యోతి సింగ్ తన క్యాన్సర్ పరిస్థితి, ట్రీట్‌మెంట్‌తోపాటు ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లే ముందు ఆకాశ్‌కు చెప్పిన విషయాలను వెల్లడించారు. ఐపీఎల్ సమయంలోనూ ఆకాశ్ తన దగ్గరకు వచ్చినట్లు పేర్కొన్నారు. ఇప్పుడు ఆకాశ్ ప్రదర్శనతో చాలా సంతోషంగా ఉందని.. ఇలాంటి క్లిష్ట సమయాల్లోనూ మా కుటుంబంలో ఆనందం నింపాడని భావోద్వేగానికి గురయ్యారు.

"భారత్ గర్వపడేలా ఆకాశ్‌దీప్ ప్రదర్శన చేశాడు. పది వికెట్లు తీయడం అద్భుతం. ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లే ముందు మేమంతా అతడిని ఎయిర్‌పోర్ట్‌లో కలిశాం. ఆసందర్భంగా 'నేను చాలా బాగున్నా. నా గురించి ఆందోళన పడొద్దు. దేశం కోసం బాగా ఆడు' అని మాత్రమే చెప్పా. ఇప్పుడు నేను క్యాన్సర్ మూడో స్టేజ్‌తో బాధపడుతున్నా. కనీసం ఆరు నెలల ట్రీట్‌మెంట్ అవసరమని వైద్యులు తెలిపారు. ఆ తర్వాత ఏమవుతుందో చూడాలి. ఆకాశ్ వికెట్ తీసినప్పుడల్లా చాలా సంతోషపడ్డా. మా చుట్టుపక్కల వాళ్లంతా చప్పట్లతో అరుస్తూ సంబరాలు చేసుకున్నారు" అని ఆనందం వ్యక్తం చేశారు.

వీడియో కాల్‌లో మాట్లాడుకున్నాం..

"మీడియాలో నా గురించి చెప్పాడని ముందు తెలియదు. క్యాన్సర్ గురించి బయట మాట్లాడేందుకు మేం సిద్ధంగా లేము. నాకోసం భావోద్వేగానికి గురై ఇలా అంకితం చేశాడు. మాపై అతడికి ఉన్న ప్రేమ ఎలాంటిదో తెలియజేస్తుంది. మ్యాచ్ ముగిసిన తర్వాత ఆకాశ్‌తో వీడియోకాల్ మాట్లాడా. 'కంగారు పడొద్దు. దేశం మొత్తం మనకు మద్దతుగా ఉంది' అని చెప్పాడు. ఆ సమయంలో నేను కంట్రోల్ చేసుకోలేకపోయా. మా నాన్న, అన్నయ్య లేనప్పటినుంచి కుటుంబాన్ని నడిపిస్తున్నాడు. ఇలాంటి సోదరుడు ఉండటం చాలా అరుదు " అని జ్యోతి సింగ్ తెలిపారు.

# ప్రపంచ అథ్లెటిక్స్ టోర్నీకి భారత్ బిడ్డింగ్



స్పోర్ట్స్ న్యూస్,07 జూలై (కెరటం న్యూస్):భారత్ మరో మెగాటోర్నీ ఆతిథ్యానికి సిద్ధమవుతున్నది. 2029తో పాటు 2031 ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌నకు ఆత్యిథ్యమిచ్చేందుకు భారత్ బిడ్డింగ్‌లో పాల్గొనబోతున్నది. ఈ ఏడాది ఆఖర్లో మొదలుకానున్న ప్రక్రియలో పాలుపంచుకోబోతున్నట్లు భారత అథ్లెటిక్స్ సమాఖ్య(ఏఎఫ్‌ఐ) అధ్యక్షుడు అదిల్లె సుమరివాలా ఆదివారం పేర్కొన్నాడు.బిడ్డింగ్‌లో పోటీపడ్డ దేశాలను అనుసరించి ప్రపంచ అథ్లెటిక్స్ సమాఖ్య 2026 సెప్టెంబర్‌లో ఆతిథ్య హక్కులు పొందిన దేశాల పేర్లను ప్రకటించనుంది. బిడ్డింగ్‌లో పాల్గొనేందుకు ఆయా సభ్యదేశాలు ఈ ఏడాది అక్టోబర్ 1 ఆఖరి తేదీగా పేర్కొన్నారు. రెండు టోర్నీలకు సంబంధించి ఆతిథ్య హక్కులు సొంతం చేసుకునేందుకు మనకు మరికొంత సమయముందని సుమరివాలా తెలిపాడు.

# గుకేశ్‌కు మూడో స్థానం



స్పోర్ట్స్ న్యూస్,07 జూలై (కెరటం న్యూస్):గ్రాండ్ చెస్ టూర్ సూపర్ యునైటెడ్ ర్యాపిడ్, బ్లిట్జ్ టోర్నీలో మొత్తంగా దొమ్మరాజు గుకేశ్ (19.3 పాయింట్లు) మూడో స్థానంలో నిలిచాడు. ర్యాపిడ్‌లో అగ్రస్థానం సాధించిన గుకేశ్.. బ్లిట్జ్ పోటీలను మూడో స్థానంతో ముగించాడు. మరో భారత ఆటగాడు ప్రజ్ఞానంద (15) తొమ్మిదో స్థానం దక్కించుకున్నాడు. మాగ్నస్ కార్ల్‌సన్ (నార్వే, 22.5) విజేతగా నిలిచాడు. వెస్లీ సో (అమెరికా, 20) రన్నరప్ ట్రోఫీని దక్కించుకున్నాడు.

# హీరోగా రవితేజ తమ్ముడి కొడుకు



మూవీ న్యూస్, 07 జులై (కెరటం న్యూస్): తన మాస్ సినిమాలతో మాస్ మహారాజ్ బిరుదు అందుకున్న రవితేజ ఫ్యామిలీ నుండి వారసుడు తెలుగు తెరకు పరిచయం అవుతున్నాడు. అయితే రవితేజ కొడుకు కాదులెండి. ఆయన తమ్ముడులో ఒకరైన రఘు కుమారుడు మాధవ్ రాజ్ భూపతి సినిమాల్లోకి అడుగుపెట్టాడు. వాస్తవానికి తన మొదటి సినిమాగా మిస్టర్ ఇడియట్ సినిమా రిలీజ్ కావాల్సి ఉంది. కానీ షూటింగ్ ఫినిష్ చేసి ఆ సినిమాను హోల్డ్ లో పెట్టేసారు.

ఇప్పుడు మాధవ్ హీరోగా ఓ సినిమా వస్తుంది. ఈ సినిమాకు డెబ్యూ దర్శకుడు నాగరాజ్ దర్శకత్వం వహిస్తున్నాడు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో రాబోతున్న ఈ సినిమాకు 'మారెమ్మ' అనే టైటిల్ కూడా ఫిక్స్ చేసారు. షూటింగ్ ముగించుకుని పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ లో బిజీగా ఉన్న ఈ సినిమాను ఈ ఏడాది దసరా కానుకగా రిలిజ్ చేయాలనీ భావిస్తున్నారు.

# నివిన్ పౌలీతో మమిత ప్రేమప్రయాణం



మూవీ న్యూస్, 07 జులై (కెరటం న్యూస్): కథ ఏదైనా.. ప్రేక్షకుల్ని అలరించడమే లక్ష్యంగా ఈ ఏడాది వరుస సినిమాలతో తెరపై సందడి చేయడానికి ముస్తాబవుతోంది మలయాళీ భామ మమితా బైజు. ప్రస్తుతం ప్రదీప్ రంగనాథన్‌తో 'డ్యూడ్' సినిమాతో బిజీగా ఉన్న ఆమె.. ఇప్పుడు మరో చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తాజాగా మమిత, నివిన్ పౌలీ జంటగా 'బెత్లెహం కుడుంబా యూనిట్' అనే చిత్రంలో జంటగా నటిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది చిత్రబృందం. గిరీశ్ ఏడీ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ.. సామాజిక మాధ్యమాల వేదికగా ఫొటోలను పంచుకుంది మమిత. ఈ సినిమాలో నివిన్, మమితల జోడీ, ప్రేమప్రయాణం ఆశ్చర్యపరిచేలా ఉంటుందని, సెప్టెంబరులో చిత్రీకరణ మొదలు కానుందని సినీ వర్గాలు తెలిపాయి. ఈ రొమాంటిక్ డ్రామాను భావన స్టూడియోస్ నిర్మిస్తోంది.

# అందుకే బరువు పెరిగాను



మూవీ న్యూస్, 07 జులై (కెరటం న్యూస్): హీరోయిన్ల విషయంలో ఎప్పుడూ ఏదో ఒక రూమర్ వినిపిస్తూనే ఉంటుంది. పెళ్లి అయితే మాత్రం ప్రెగ్నెంట్ అయిందంటూ లెక్కలేనన్ని రూమర్లు వచ్చేస్తాయి. ఇప్పుడు స్టార్ హీరోయిన్ సోనాక్షి సిన్హా విషయంలోనూ ఇలాంటి రూమర్లే వినిపిస్తున్నాయి. ఆమెకు జహీర్ ఇక్బాల్ తో పెళ్లి అయిన విషయం తెలిసిందే. వీరిద్దరూ ప్రస్తుతం మ్యారేజ్ లైఫ్ ను ఎంజాయ్ చేస్తున్నారు. రీసెంట్ గా సోనాక్షి కొంచెం బరువు పెరిగింది. అది చూసిన వారంతా ఆమె ప్రెగ్నెంట్ అంటూ నానా రకాల రూమర్లు క్రియేట్ చేస్తున్నారు. బాలీవుడ్ మీడియాలోనూ ఈ రకమైన రూమర్లు ఎక్కువ అవుతున్నాయి. తాజాగా వీటిపై సోషల్ మీడియా వేదికగా స్పందించింది.

ఇందుకు తన భర్తే కారణం అంటూ తెలిపింది. తన భర్త తరచూ తినడానికి ఏదో ఒకటి తెస్తున్నాడంట. అతిగా తినడం వల్ల తాను బరువు పెరిగానని.. అది చూసి ప్రెగ్నెంట్ అంటూ రూమర్లు క్రియేట్ చేస్తున్నారంటూ చెప్పుకొచ్చింది ఈ బ్యూటీ. తన భర్తతో చేసిన వాట్సాప్ చాట్ ను బయట పెట్టింది. ఇందులో తన భర్త తినడానికి ఏమైనా తీసుకురావాలా అంటూ మెసేజ్ పెట్టాడు. నేను ఇందాకే నీ ముందే డిన్నర్ చేశాను కదా. అంటూ సోనాక్షి రిప్లై ఇవ్వడం ఇందులో మనకు కనిపిస్తుంది. మొత్తంగా సోనాక్షి సిన్హా ప్రెగ్నెంట్ వార్తలపై ఆమె స్వయంగా స్పందించాల్సి వచ్చిందన్నమాట.